మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

శాయంపేట, అక్టోబర్ 8 : రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం భూపాలపల్లిలో పర్యటిస్తున్నందున మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి సూచించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేటీఆర్ పర్యటన విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల ప్రారంభోత్సవాలు చేయడానికి ముఖ్య అతిథులుగా మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో భూపాలపల్లిలో నిర్వహించే పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు శాయంపేట మండల ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సభ్యులు, బీఆర్ఎస్ అన్ని విభాగాల కమిటీ సభ్యులు, గండ్ర యువసేన నాయకులు, సోషల్ మీడియా మిత్రులు, అన్ని వర్గాల ప్రజలు, హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నడికూడలో..

నడికూడ : నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నారని పార్టీ మండలాధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి ఆదివవారం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ సమన్వయ సభ్యులు, ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్‌లు, యూత్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నిబంధనల మేరకే కార్యకలాపాలు

పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి

పరకాల, అక్టోబర్ 8 : మాదారం పీఏసీఎస్ పరిధిలో నిబంధనల మేరకే కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు సొసైటీ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ చెలుమల్ల సురేందర్ రెడ్డి ఇటీవల రాజీనామా చేయగా, పాలక వర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యకలాపాలు నిబంధనల మేరకే నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఏటా కార్యకలాపాలపై రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆడిట్ జరుగుతుందని, సొసైటీ, పాలకవర్గంపై కొందరు కావాలని అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాగా, సంఘం పరిధిలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని, ఆరోపణలను పాలకవర్గం ఖండిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వైస్ చైర్మన్ రాజీనామాను అమోదించనట్లు, నూతన వైస్ చైర్మన్ నియామక ప్రక్రియను చేపట్టేందుకు గాను డీసీవో ద్వారా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యుడు డీ రాజు, వినయ్‌కుమార్, రాజిరెడ్డి, ప్రమీల, రాజనర్సయ్య, రాజమ్మ, సీఈవో షర్ఫొద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి

రాష్ట్రంలో సుభిక్ష పాలన..

బీచ్‌రాజుపల్లిలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న నవీన్‌రావు

- చిన్నారి నుంచి వృద్ధుల వరకు అందుతున్న సంక్షేమ ఫలాలు
- జిల్లా గ్రంథాలయం చైర్మన్ నవీన్‌రావు

మరిపెడ, అక్టోబర్ 8: సీఎం కేసీఆర్ సుభిక్ష పాలనలో శిశువుల నుంచి వృద్ధుల వరకు వివిధ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని బీచ్ రాజ్‌పల్లి గ్రామంలో బతుకమ్మ కానుకగా మహిళలకు ప్రభుత్వం అందజేసిన చీరెలతో పాటు గృహలక్ష్మి మంజూరి పత్రాలను స్థానిక సర్పంచ్ నాతి కృష్ణతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళ సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం కల్యాణలక్ష్మి, ప్రభుత్వ అసుపత్రుల్లో ఉచిత సుఖ ప్రసవాలు, ఐసీడీఎస్ అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. మహిళల సాధికారత కోసం గ్రామైక్య సంఘాల ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తూ అండగా నిలుస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

బేతేలు ఆశ్రమంలో అన్నదానం

పరకాల, అక్టోబర్ 8 : బీఆర్ఎస్ నాయకుడు కోడూరి మల్లేశం 3వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని బేతేలు ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బొచ్చు భాస్కర్ ఆధ్వర్యంలో బేతేలు ఆశ్రమంలో మల్లేశం వర్ధంతి నిర్వహించారు. 1వ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్, సిలువేరు రాఘువులు, రవికుమార్, మంద సురేశ్, వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం చేస్తున్న కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్

అల్లరి

ALLARI

మారిన మార్జాలం!

కథ

ఒక చెట్టుపై పిచ్చుక గూడుకట్టుకొని, తన పిల్లలతో నివాసం ఉన్నది. అదే చెట్టుతొర్రలో ఒక ఉడుత ఉండేది. అవి రెండూ మంచి నేస్తాలు. ఒకరోజు అక్కడికి ఒక పిల్లి వచ్చింది. పిచ్చుక పిల్లలను తినాలని పథకం పన్నింది. ముందుగా ఉడుతతో తియ్యని మాటలు చెబుతూ, స్నేహం చేస్తానని అన్నది. అప్పుడు ఉడుత.. ''నీ స్నేహం గురించి మొదట పిచ్చుకను అడుగు!'' అని చెప్పింది. పిల్లి వెళ్లి పిచ్చుకను అడిగితే.. అది ఒప్పుకోలేదు. పిల్లి మళ్లీ వెళ్లి ఉడుతను బతిమాలింది. ''నేను పిల్లినైనంత మాత్రాన మీకు అపకారం చేస్తానా? కొన్ని రోజులు నాతో స్నేహం చేస్తే మీకే నా గుణం తెలిసిపోతుంది. ఆ తర్వాత నచ్చకుంటే నేనే వెళ్లిపోతాను'' అని అన్నది. ఆ మాటలకు ఉడుత కరిగిపోయింది. పిచ్చుకను సమదాయించి, పిల్లితో స్నేహానికి ఒప్పించింది. తన పథకం ఫలించినందుకు పిల్లి ఎంతో సంతోషించింది. 'పిచ్చుక పిల్లలను ఎప్పుడు తిందామా!?' అని ఎదురుచూస్తూ ఉన్నది. ఇంతలో అక్కడికి ఒక పాము వచ్చి.. పిచ్చుక పిల్లలను తినడానికి చెట్టు ఎక్కబోయింది. ఆ సమయంలో అక్కడ తల్లి పిచ్చుక, ఉడుత లేవు. ఆహారం కోసం బయటికి వెళ్లాయి. అప్పటిదాకా బయట తిరిగి.. అప్పుడే చెట్టు దగ్గరికి వచ్చింది పిల్లి. పిచ్చుక పిల్లల కోసం చెట్టు పైకి ఎక్కుతున్న పామును చూసింది. తన ఆహారం తినేందుకు ప్రయత్నిస్తున్న పాముపై దానికి విపరీతమైన కోపం వచ్చింది. అందుకే, పాముతో భీకరంగా పోరాడింది. దాంతో పాము భయపడి పారిపోయింది. కానీ, పిల్లి మాత్రం గాయపడ్డది. అవి పోట్లాడుకుంటున్నప్పుడే.. పిచ్చుక, ఉడుత అక్కడికి వచ్చాయి. తన పిల్లల కోసం పిల్లి చేసిన ఉపకారాన్ని కొనియాడింది పిచ్చుక. పిల్లిని తప్పుగా అర్థం చేసుకున్నందుకు క్షమించమని అడిగింది. పిచ్చుక మాటలకు పిల్లి ఎంతో పొంగిపోయింది. దాని మనసు కరిగి.. తన ప్రవర్తనే మారిపోయింది. 'ఇప్పటి నుంచి మిత్రధర్మం

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య

దారి చూపండి

పైన ఉన్న బుల్లి కుందేలు.. ఆ క్యారెట్లన్నీ తినుకుంటూ, తల్లిని చేరే దారి చూపండి.

జిగ్సా పజిల్

పైన ఉన్న కుక్క బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.

చెప్పకోండి

1. భారత అత్యున్నత పౌర పురస్కారం ఏది?
2. 'ది లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' ఏ దేశంలో ఉన్నది?
3. కోడిగుడ్డు తెల్లసొనలో ఉండే ప్రొటీన్ ఏది?

విటిక్ ట్యాండ్స్



సీహెచ్. మధుప్రియ
రాయిలాపూర్.

పదప్పటి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Private

Ex : Rat

టంగ్ ట్విస్టర్స్

Fresh French fried fly fritters.

పెద్దల మాట

బలంగా పోరాటం చేయకపోయినా, ధైర్యంగా సవాళ్లను స్వీకరించకపోయినా సగం అపజయం పొందినట్టే.

- నేతాజీ సుభాష్ చంద్రబోస్

ఆ పదమేంటి?

C E K N I H

C

ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

జవాబులు : చిత్రంలోని : 1. ఈగలతో, 2. జడతో, 3. ఆవాలతో ఆ పదమేంటి? : CHICKEN

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా :
zindagi@ntnews.com